విశాలాంధ్ర
గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

నూతన ప్రభుత్వానికి సమస్యల సవాళ్లు

పోలవరం ప్రాజెక్టు పనుల పునరుద్ధరణ
మెగా డీఎస్సీ సంతకం కోసం ఎదురుచూపులు

విశాలాంధ్ర బ్యూరో -ఏలూరు: వైసీపీ ఐదేళ్ల అసమర్థ పాలనలో అనేక రంగాలు కుదేల య్యాయి. సాగునీటి ప్రాజెక్టులను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. కనీసం కాలువలో మరమ్మతులు కూడా చేయకపోవ డంతో సాగునీరు అందక ఆయకట్టు రైతులు పంటలు పండించుకోలేకపోతున్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం మొదలుపెట్టిన ప్రాజెక్టులను అంగుళంకూడా ముందుకు తీసుకు వెళ్ళలేదు. రాష్ట్రంలో అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడి ఎన్‌డిఏ కూటమికి పట్టం కట్టారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లుగా కొనసాగించిన విధ్వంసాన్ని పూడ్చాల్సిన బాధ్యత నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధు లపై ఉంది. అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించి పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పోలవరం ప్రాజెక్టు పనులు పునరుద్ధరణ

తెలుగు ప్రజల జీవనాడి, ఏకైక ప్రాజెక్టు పోలవరం అనడంలో ఎటువంటి సందేహం లేదు. తెలుగుదేశం ప్రభుత్వం గతంలో అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారాన్ని పోలవరంగా నామకరణం చేసి సమీక్షలు జరిపేవారు. ప్రాజెక్టు పనులను ఎక్కువ 70 శాతం పూర్తి చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టు పనులు అటకెక్కాయి. దీంతో ప్రాజెక్టు నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మిగిలిపోయింది. డయాఫ్రమ్ వాల్ మరమ్మతులు, ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయాల్సిన బాధ్యత నూతన ప్రభుత్వంపై పడింది. రాబోయేది వర్షాకాలం సీజన్ కావడంతో పనులు మందకొండిగా సాగుతాయి. ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు నష్టపరిహారం అందరి దాక్షగానే పునరావాస కాలనీలలో మౌలిక సదుపాయాలు నష్టపరిహారం చెల్లింపుతో పాటు, పునరావాస కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించి, ఉపాధి చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. సమస్యలను అధిగమించి ప్రాజెక్టు పనులను శరవేగంగా పరిగెత్తించాల్సిన బాధ్యత నూతనంగా కొలువుదీరే ప్రభుత్వంపై ఆధారపడి ఉంది.

చింతలపూడి చింత తీరేనా...

గోదావరి జలాలను ఎత్తిపోసి ఏలూరు, కృష్ణాజిల్లా మెట్ట ప్రాంతాలకు సాగు, తాగునీటిని అందించేందుకు ఉద్దేశించిన చింతలపూడి ఎత్తిపోతల పథకానికి గ్రహణం పట్టింది. టిడిపి హయాంలో రూ.4,909 కోట్ల అంచనాతో ప్రారంభించిన పనులు పరుగులు పెట్టాయి. కానీ వైసీపీ ప్రభుత్వం గద్దెనెక్కగానే రివర్స్ టెండరింగ్ పేరిట ఏడాది పాటు పనులు ఆపేసింది. ప్రధానంగా రైతుల నుండి సేకరించిన భూములకు చెల్లించాల్సిన నష్టపరిహారం ఇవ్వకపోవడంతో పనులు బంద్ అయ్యాయి. వైసీపీ సర్కారు ఉదాసీనత కారణంగా పరిహారం చెల్లింపులోనూ... తదుపరి భూసేకరణలో తీవ్ర జాప్యం జరిగింది. ప్రస్తుతం కొలువుదీరే ప్రభుత్వంలో భూసేకరణ జరిగి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తారని ఆశిద్దాం..

అటకెక్కిన కాలువల ఆధునికీకరణ

వైసీపీ ప్రభుత్వం కాలువల ఆధునికీకరణ పనులను అటకెక్కించి ఆయకట్టు రైతులను నిట్ట నిలువునా ముంచింది. ప్రధాన కాలువలతో పాటు డిస్ట్రిబ్యూటరీలు, ఉప కాలువల మరమ్మతులకు నిధుల కోసం అధికారులు గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినా ఫలితం లేకపోయింది.

కాలువలు దెబ్బతినడంతో వేలాది ఎకరాల ఆయకట్టులో పంటలు వేయలేని దుస్థితి నెలకొంది. ప్రధానంగా ఏలూరు, కృష్ణ కాలువలలో వీలైనంత వేగంగా మరమ్మతులు చేస్తే ఆయకట్టు రైతుల్ని కొంతవరకైనా ఆదుకొని అవకాశం ఉంటుంది.

ఖరీఫ్‌లో విత్తనాలు అవసరం

గత ఏడాది ఖరీఫ్‌లో వర్షాలు లేక రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈసారి వరుణుడు కరుణిస్తుండడంతో రైతులు పొలాలను సిద్ధం చేస్తున్నారు. ఇప్పటివరకు ఉన్న ప్రభుత్వ విత్తనాల పంపిణీపై దృష్టి సారించలేదు. ఉమ్మడి పశ్చిమగోదావరి వ్యవసాయ ఆధారిత జిల్లా కావున రైతులకు సకాలంలో విత్తనాలు అందించాల్సిన అవసరం ఉంది. పేర్లు నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. కానీ సరిపడా విత్తనాలు అందుబాటులో లేవు. రైతులకు సరిపడా విత్తనాలు అందుబాటులో ఉండే విధంగా జిల్లా ప్రజా ప్రతినిధులు దృష్టి సారించాలి.

నిరుద్యోగుల ఎదురుచూపులు

ఎన్డీఏ ప్రభుత్వం నేడు కొలువుదీర నుంది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలి సంతకం మెగా డీఎస్సీపై చేస్తారని జిల్లాలోని డీఎస్సీ అభ్యర్థులు ఆశగా ఎదురుచూస్తున్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం 2014-19 లో టిడిపి ప్రభుత్వం రెండు డీఎస్సీ నోటిఫికేషన్లు విడుదలలో 10,313,2018 లో 7,902 పోస్టులు భర్తీ చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తొలి సంతకం మెగా డి.ఎస్.సి.పై సంతకం చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. దీంతో తాజాగా మళ్లీ చంద్రబాబు నేడు మెగా డీఎస్సీ పై సంతకం చేయనున్నారు. ఇప్పటికే అభ్యర్థులు భారీగా చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి తరలి వెళ్ళనున్నారు.

పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేస్తా

కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ

విశాలాంధ్ర -భీమవరం: ఐదేళ్లలో ఏపీకి కొత్త పరిశ్రమ వచ్చిందే లేకపోగా ఉన్న వాటిని సాగనంపారని గత ఐదేళ్లలో ఒక్కటంటే ఒక్క కొత్త పరిశ్రమ కూడా వచ్చిన సందర్భమే లేదని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్‌వర్మ పేర్కొన్నారు. భూపతిరాజు శ్రీనివాస వర్మ తండ్రి సూర్యనారాయణ రాజు అస్వస్థతకు గురై స్థానిక ఇంపీరియల్ హాస్పిటల్‌లో చేరడంతో మంత్రి ఢిల్లీ నుంచి రాజమండ్రి విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి రోడ్డు మార్గాన భీమవరం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంపీరియల్ హాస్పిటల్ వద్ద మీడియాతో మాట్లాడుతూ భారత ప్రధానిగా మూడోసారి బాధ్యతలు స్వీకరించిన నరేంద్ర మోదీ మంత్రివర్గంలో తనకు అవకాశం ఇవ్వటం చాలా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. డబుల్ ఇంజిన్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమని తాము ఎన్నికల్లో చేసిన ప్రచారానికి ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన వచ్చిందని తెలిపారు. విశాఖ ఉక్కు అంశంపై నిర్ణయం తీసుకోడానికి సమయం పడుతుందని ఆయన పేర్కొన్నారు. తన శాఖ పై అవగాహన చేసుకొని శక్తి వంచనలేకుండా పనిచేస్తానని, మోడీ తనపై ఉంచిన బాధ్యతలను అంకిత భావంతో నెరవేరుస్తా నన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి కేంద్ర మంత్రి వర్గంలోని తన సహచరులతో సమన్వయంతో పనిచేస్తూ రాష్ట్రాభివృద్ధికి పాటు పద్తానన్నారు.

ఎన్‌సీసీతో విద్యార్థులకు క్రమశిక్షణ

- సంకల్పబలం ఉంటే ఏమైనా సాధించవచ్చు
- కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర-ఏలూరు: సంకల్పబలం, క్రమశిక్షణ ఉంటే జీవితంలో ఏమైనా సాధించవచ్చని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం పెదవేగిలోని జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహిస్తున్న ఎన్‌సిసి వార్షిక శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో క్రమశిక్షణ అనేది ఎంతో ముఖ్యమని విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ అలవాటు చేసుకున్నట్లయితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. మానసికంగా మంచి సంకల్పాన్ని తలచుకొని ముందుకు వెళ్లితే ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు ఎవరూ మనల్ని ఆపలేరని పేర్కొన్నారు. క్రమశిక్షణ, సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోవడంతోపాటు సమస్య ఎదురైనప్పుడు కంగారు పడకుండా ఆసమస్య నుండి బయటపడేందుకు ఆలోచన చేయాలన్నారు. శిక్షణా సమయంలో వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకునేందుకు జీవననైపుణ్యం, జాతీయ సమైక్యత, జాతినిర్మాణం అనే అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తొలుత ఎన్ సిసి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ యస్ ముఖర్జీ స్వాగతోపన్యాసం చేశారు. కార్యక్రమంలో జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ వై.ఎస్.ఎస్. చంద్రశేఖర్, పెదవేగి తహసీల్దార్ సూర్య ప్రభ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయాలని ఆందోళన

విశాలాంధ్ర-టి నరసాపురం: తిరుమలదేవిపేట కాలనీలో స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయాలని గ్రామస్థులు జంగారెడ్డిగూడెం నుంచి చింతలపూడి వెళ్ళే ఆర్‌అండ్‌బి రహదారిపై మంగళవారం ఆందోళన చేసారు. రాకపోకలు ఆగిపోయాయి. ట్రాఫిక్ స్తంభించింది. స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కొన్ని రోజులుగా తమ ఇళ్లకు బురద నీరు సరఫరా అవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బురదనీరు త్రాగడం వలన ఆరోగ్య సమస్యలు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడకు చేరుకున్న పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ వారితో చర్చలు జరిపి ఆందోళన విరమింప చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోరు నుంచి బురద నీరు ఇళ్లకు సరఫరా కాకుండా చర్యలు తీసుకుంటామని, అప్పటి వరకు సమీప రైతు పొలంలోని బోరు నీటిని ఇళ్లకు సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు.

సాగునీటి కాల్వల బాగు రైతుకు మేలు

విశాలాంధ్ర - చింతలపూడి: సాగునీటి కాలువలను బాగు చేయడం, పూడికలు తీయడం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని సాగునీటి సౌకర్యం మెరుగవుతుందని తెలుగు రైతు ఏలూరు జిల్లా అధ్యక్షులు గుత్తా వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం చింతలపూడి మండలం శివపురం గ్రామంలో లింగ

సముద్రం చెరువు పారుదలలో ఉపాధి హామీ పథకంలో చేస్తున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో గ్రామంలో ఉన్న సాగునీటి కాలువలు మొత్తాన్ని పూడిక తీసి వేయాలని పై అధికారులను కోరినట్లు ఆయన తెలిపారు. దానివలన రైతుకు ఎంతగానో మేలు జరుగుతుందన్నారు. వర్షం కురిసిన నీరుగాని, చెరువులలో ఉన్న నీరు సులభంగా చివరి పొలాల వరకు వచ్చి చేరుతుందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రైతులకు చేయగలిగినంత మేలు జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

సూపర్ సిక్స్ పథకంలో రంగస్థల కళాకారులకు ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రజానాట్యమండలి సబ్ కమిటీ కన్వీనర్ టీవీఎస్ రాజు

విశాలాంధ్ర-కామవరపుకోట: తేదేపా ఎన్నికల ప్రణాళికలో ప్రకటిం చిన ఆరు సూత్రాల పథకంలో ఆంధ్రప్రదేశ్ రంగస్థల కళాకారులకు ప్రాధాన్యత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఏలూరు జిల్లా సబ్ కమిటీ కన్వీనర్ టీవీఎస్ రాజు మంగళవారం ఒక ప్రకటనలో నూతనంగా ఏర్పడబోయే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన ఆరు సూత్రాల పథకం అమలు చేయబోతున్న కూటమి ప్రభు త్వానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. 60 సంవత్సరాలు

దాటిన వృద్ధ కళాకారులకు ప్రస్తుతం వస్తున్న పెన్షన్ తమ వైద్య ఖర్చులు కూడా చాలటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 70 సంవత్సరాలు నిండిన కళాకారులు రంగస్థలంపై బహుముఖ కళా రూపాలు ప్రదర్శించి లక్షలాదిమంది ప్రేక్షకుల మన్నాళ్ళపల్లి అవార్డుని స్వీకరించి ఆఖరి దశలో ఆకలి మంటలతో అనారోగ్యంతో అల్లాడి పోతున్న వృద్ధ కళాకారులకు కనీసం నెలకు రూ.7వేలు పెన్షన్ ఇచ్చి నిరుపేద వృద్ధ కళాకారులను తెలుగుదేశం ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రసాద్‌కు సత్కారం

విశాలాంధ్ర - భీమవరం టౌన్ : భూటాన్ దేశంలో 8 రోజులపాటు వివిధ ఆధ్యాత్మిక ధ్యాన కేంద్రంలో సంగీత కీర్తనలు ఆలపించి బౌద్ధుల ఆశీస్సులు, అభినందనలు, సత్కారాలు పొంది తిరిగి స్వదేశం భీమవరం వచ్చిన పిప్పళ్ల ప్రసాద్ కు మంగళవారం కళాకారుల సంఘం అధ్వర్యంలో స్థానిక వెంకట్రామ థియేటర్ కన్వరెన్స్ హాల్లో అభినందలు తెలుపుతూ సత్కరించారు. పిప్పళ్ల ప్రసాద్ మాట్లాడుతూ ఏప్రియల్ 12న భూటాన్ దేశం ఏకత్వా స్పిరిట్యుయల్ ఆర్గనైజేషన్ చైర్మన్ ప్రబోధ్ అచ్యుత్ తనకు ఆహ్వానం పంపారని, మే నెలలో ఆయా ప్రదేశాలు ధ్యాన కేంద్రాలు తెలుపుతూ ఏర్పాట్లు చేశారని, మే 31 నుంచి జూన్ 10 వరకు భూటాన్‌లోని 5 ప్రాంతాలలో సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. 150 ప్రాంతాల వారు ఈ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. కళాకారుల సంఘం కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ గతంలో 12 దేశాల్లో ప్రసాద్ సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారని, విదేశీ కార్యక్రమాల పట్ల త్వరలో కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా అభినందన సత్కార కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు. అనంతరం ప్రసాద్‌ను సత్కరించారు. కార్యక్రమంలో పట్టణ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ, చైతన్య భారతి నాటక పరిషత్ సభ్యులు భట్టిప్రోలు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : పట్టణంలో నల్లజర్ల రోడ్డులో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో హుండీని సోమవారం తెల్లవారుజాము రెండు గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు గునపముతో పగలకొడుతూ ఉండగా ఆలయం ఎదురుగా ఉన్న కాఫీ హెూటల్ మహిళ యజమాని గమనించి ఆలయానికి ఉన్న గేట్లను వేసి గడియ పెట్టి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఆలయం వద్దకు చేరుకుని దొంగతనానికి పాల్పడిన ఆ ఇద్దరు వ్యక్తులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వీరు ఇరువురు వ్యక్తులు మొదటిగా మండలంలో పొంగుటూరు గ్రామంలోని సాయిబాబా ఆలయంలో చోరీకి ప్రయత్నించి, తరువాత కొయ్యలగూడెం పట్టణంలో ప్రధాన రహదారి పక్కన ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలోని నగదును దోపిడీ చేస్తూ పట్టుబడ్డారు.

మొక్కులు తీర్చుకున్న కూటమి నాయకులు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినందుకు రెండు పంచాయతీల ప్రజలు మొక్కుబడి తీర్చుకున్నారు. మంగళవారం మాజీ సర్పంచ్ ఎస్‌ఆర్‌ఆర్ నరసింహారాజు ఆధ్వ ర్యంలో జనసేన, బీజేపి పార్టీకి చెందిన శ్రేణులు మద్ది ఆంజనేయస్వామి

పుణ్యక్షేత్రానికి ఇరవై కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారు. గవరవరం, చొప్ప రామన్నగూడెం, గ్రామపంచాయతీలకు చెందిన ముప్పై నాలుగు మంది శ్రేణులు పాదయాత్రలో పాల్గొన్నారు. జంగారెడ్డిగూడెంలో వీరికి డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆకుల శ్రీను,రాఘవరాజు నారాయణ, ఆకుల రాము, మహిళా కార్యకర్తలు వద్దిరెడ్డి అలేఖ్య, ఆకుల పద్మ, హేమ సుధా, ఆకుల భారతి, మార్గాన్ని నీలిమ, ముల్లపూడి దుర్గ తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణ మృతి బాధాకరం

విశాలాంధ్ర -భీమవరం: కామవరపుకోట విశాలాంధ్ర విలేకరి రామకృష్ణ అకాల మృతికి సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. విశాలాంధ్ర విలేకరిగా పనిచేస్తూ ఎంతో భవిష్యత్తు వున్న రామకృష్ణ అతి చిన్న వయసులోనే మృతి చెందడం బాధాకరమన్నారు. విలేకరిగా పనిచేస్తూ పార్టీ ఉద్యమాలకు తనవంతు సహకారం అందించిన రామకృష్ణ మృతి తీరని లోటుగా పేర్కొంటూ నివాళులర్పించారు.

నిబద్ధతతో పని చేయాలి

విశాలాంధ్ర - పెంటపాడు: నిబద్ధతతో చేసిన తరువాతే దాని ఫలితం కోసం ఎదురు చూడాలనేదే ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సిద్ధాంతమని జనసేన యువనేత బొలిశెట్టి రాజేష్ పేర్కొన్నారు. పెంటపాడు మండలం పడమర విప్పరులో సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా బొలిశెట్టి రాజేష్ మాట్లాడుతూ అభివృద్ధి పనులనేవి ఏ ప్రభుత్వం మంజూరు చేసింది అనేది చూడకుండా, ప్రజలకు మంచి జరుగుతుందా లేదా అనేది తమ ప్రభుత్వ సిద్ధాంతమని, అదే రీతిలో గతంలో మంజూరైన పనులను తాజాగా ప్రారంభించడం దానికి నిదర్శనం అన్నారు. రాబోయే రోజుల్లో కూడా నియోజకవర్గ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. తన తండ్రి గెలుపు కోసం కూటమి నాయకులు చిత్తశుద్ధితో పనిచేసి భారీ విజయాన్ని అందించారన్నారు. తమకోసం పాటుపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి సుముచిత స్థానం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను కేవలం బోధనకే పరిమితం చేయాలి

విశాలాంధ్ర - కైకలూరు: ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులను కేవలం బోధకే పరిమితం చేయాలని డీపీఆర్‌టియూ రాష్ట్ర కోశాధికారి రామాంజనేయులు పేర్కొన్నారు. కేవలం విద్యార్థులకు విద్య చెప్పే దానికి మాత్రమే ఉపయోగించాలని అప్పుడే విద్యా వ్యవస్థ మెరుగుపడుతుందన్నారు. భవిష్యత్తు భావితరాలు చక్కగా చదువుకొని ఉన్నతవంతులు అవుతారని, పిల్లలకు చదువు చెప్పడం మీద కాకుండా,వాళ్లకి బట్టలు ఇచ్చావా, గుడ్డు పెట్టేవా, చిక్కి ఇచ్చావా, షూ బెల్ట్ ఇచ్చావా ట్యాబ్ ఇచ్చావా టాయిలెట్ బాగున్నాయా ఆ మధ్యమాలు చూసావా ఆ మాధ్యమాల్లో అప్లోడ్ చేసావా ఇలాంటి విద్యేతర పనుల కొరకు ఉపాధ్యాయులని వినియోగించకుండా

ఇతరులను కేటాయించాలని ప్రైవేట్ విద్యాసంస్థలు కేవలం చదువు మీద మాత్రమే ఉపాధ్యాయులను ఉపయోగించడం వలన అక్కడ మెరుగైన ఫలితాలు వస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్లు మీద విద్యార్థుల బట్టలు బెల్టు చిక్కీలు గుడ్లు,రాగిజావలు దుర్వినియోగ మౌతున్న ట్యాబ్ ల, ఇతర విషయాల మీద ఉపాధ్యాయులను పని చేయించడం వలన అక్కడ చదువు చెప్పే సమయం తగ్గిపోవడం వలన విద్యార్థులకు నష్టం కలుగుతుంది. ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విద్యార్థులు బీద అతి బీద వారు కావున రకరకాలైన ఆర్థిక ఆర్థికేతర సమస్యలు వారికుండి తక్కువ రోజులు మాత్రమే పాఠశాలకు వస్తారని, వచ్చిన కొద్ది రోజుల సమయాన్ని కేవలం విద్య కోసమే ఉపాధ్యాయులను వినియోగించినట్లయితే వారికి విద్యను అందించడంలో సఫలీకృతం కావచ్చునన్నారు. ఉపాధ్యాయులు వారి జీతాలలో సొమ్ములను వారి పిల్లల భవిష్యత్ కోసం వినియోగించుకునే వారి హక్కులను కాలరాయకుండా ప్రభుత్వాలు దుర్వినియోగం చేయకుండా వాడుకోకుండా చూడాలని, సామాన్య ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్యం అందిస్తూ ఈ హెచ్ ఎస్ 11 ద్వారా ఉద్యోగస్తులకు పూర్తిగా వైద్యం అందటం లేదని, తామూ ప్రజలమేనని ఎన్నో ఆశలు పెట్టుకున్న ఉద్యోగస్తులకు న్యాయం జరిగేట్టు చూడాలని విజ్ఞప్తి చేశారు.

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం
సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
HMOP No. 54/2023

బిట్వీన్ :
మారిశెట్టి మహేశ్వరి - పిటీషనరు
మరియు
మారిశెట్టి సుబ్బారావు, తండ్రి (లేటు) సత్యనారాయణ, హిందువు, పురుషుడు, వయస్సు 35సం॥లు, లారీ డ్రైవర్, డోర్ నెం. 7-24-25/1, 12వ వార్డు, పాతూరు, తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా - రెస్పాండెంటు

పై నెంబరు విడాకుల కేసులో పైన తెలిపిన గౌరవ కోర్టువారు మీకు నోటీసులు జారీ చేసి మిమ్మల్ని కోర్టుకు హాజరుకావాలని ఆదేశించినప్పటికీ, సదరు నోటీసులు రెస్పాండెంట్ అయిన మీరు తీసుకోనందు వలన పైన తెలిపిన గౌరవ కోర్టువారు ప్రత్యామ్నాయంగా ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు మీకు సర్వీసు చేయమని ఆదేశించియున్నారు. అందువలన మీకు తెలుపనది ఏమనగా పై నెంబరు కలిగిన విడాకుల కేసు ది. **03-07-2024వ తేదీకి** వాయిదా పడియున్నది. ఆ దినమున అనగా ది. **03-07-2024 తేదీన ఉదయం గం॥ 10.30ని॥లకు** పైన తెలిపిన గౌరవ కోర్టువారి ముందు తప్పనిసరిగా హాజరు కావలెను. ఆ విధంగా హాజరుకాని యెడల గౌరవకోర్టువారు మిమ్మల్ని ఎక్స్‌పార్టీ చేసి మీకు వ్యతిరేకంగా తీర్మానించెదరని ఇందుమూలంగా మీకు తెలుపడమైనది.

కొత్తపల్లి ప్రసాద్, అడ్వకేట్,
సిపాయిపేట, తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా.
సెల్ : 9963414172.
తాడేపల్లిగూడెం, తేది : 12-06-2024

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

విశాలాంధ్ర - గణపవరం: ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల కోసం డిగ్రీ అడ్మిషన్లు ప్రారం భించినట్లు శ్రీ చింతలపాటి వర ప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి తెలిపారు. ఆమె మాట్లా డుతూ బీఏ ఎకనామిక్స్, బీఎస్సీ, ఎంపీసీ, బీఎస్సీ జువాలజీ, బిఎస్సీ ఎంపీసీఎస్, బికామ్ కంప్యూటర్ అప్లికేషన్స్ కోర్సులు అందు బాటులో ఉన్నాయన్నారు.పై కోర్సులకు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు మాత్రమే తీసుకుంటారని తెలిపారు. అర్హులైన

విద్యార్థినీ విద్యార్థినులకు ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లు అందిస్తారని తెలిపారు. కళాశాలలో రక్షిత మంచి నీరు, అధునాతన వాష్ రూమ్స్, డిజిటల్ విద్యా బోధన, డిజిటల్ లైబ్రరీ, సెమినార్ హాల్, లేబరేటరీ, గ్రీన్హౌస్, బొటనికల్ గార్డెన్ వంటి వసతులు అందుబాటులో ఉన్నాయన్నారు. డిగ్రీ అడ్మిషన్లు కావాల్సిన విద్యార్థినీ విద్యార్థినులు రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు, ఆధార్,ఇంటర్మీడియట్ మార్కుల లిస్టు,టీసీ,పదో తరగతి మార్కుల లిస్టు ఒరిజినల్, పోటోస్టాట్ కాపీలను తీసుకురావాలన్నారు. పూర్తి వివరాలకు సెల్ నెంబర్ పి. దేవా 7901056668ను సంప్రదించా లన్నారు.

నియోజకవర్గ అభివృద్ధిపై లోకేష్‌తో చర్చించిన ఎమ్మెల్యే రోషన్

విశాలాంధ్ర- లింగపాలెం: రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో పార్టీ అధినాయకుడు చంద్రబాబు నిర్వహించిన సమావేశం అనంతరం చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ లోకేష్‌తో ప్రత్యే కంగా సమావేశం అయ్యారు. మర్యాద పూర్వకంగా జరిగిన ఈ

సమావేశంలో ఎమ్మెల్యే చింతలపూడి నియోజకవర్గ అభివృద్ధిపై పార్టీ అధినాయకుడు లోకేష్ తో చర్చించారు. ఈ సందర్భంగా లోకేష్ ఎమ్మెల్యే అభిప్రాయాలను విన్నారు.మంచి మెజార్టీతో విజయం సాధించిన ఎమ్మెల్యే రోషన్‌ను లోకేష్ ఈ సందర్భంగా అభినందించారు.

ఊటికూరికి సన్మానం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ప్రభుత్వ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ చేసిన డాక్టర్ ఊటికూరి వరప్రసాద్‌కు మంగళవారం సన్మానం చేశారు. బోడి గూడెం హైస్కూల్లో ఉపాధ్యాయునిగా చేస్తున్న ప్రసాద్‌ను ఆయన సతీమణిని కొయ్యల గూడెంలోని సెయింట్

లూథరన్ చర్చిలో ఘనంగా సత్కరించారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి వివిధ తరగతుల పాఠ్య పుస్తకాలలో ప్రసాద్ రచించిన పాఠ్యాంశాలను ప్రచురించడం వాటిని విద్యావ్యవస్థలో ప్రవేశపెట్టడం మన ప్రాంతానికి దక్కిన ఘనత అని చర్చి పెద్దలు పేర్కొన్నారు. రాష్ట్ర, జాతీయస్థాయిలో తెలుగు రాష్ట్రాల ప్రతినిధులు, జాతీయస్థాయిలో కేంద్ర మంత్రుల చేతుల మీదుగా వరప్రసాద్ పురస్కారాలు అందుకున్నారని అన్నారు. ఉద్యోగ విరమణ చేసిన తర్వాత కూడా పాఠ్యాంశాల సేకరణలో ప్రభుత్వానికి తన సహాయం అందిస్తానని వరప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిడివికే ప్రసాద్, కరుణానిధి, బొలుసు నాగేశ్వరరావు, కొల్లూరు లక్ష్మణ్,డివిఎస్ రామారావు, మడిచర్ల శ్రీనివాస్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జంతువధ నేరమంటూ ర్యాలీ

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : జంతువుల వధ చట్ట రీత్యా నేరమని, గోవధ బ్రహ్మ హత్య పాతకమని, జంతువుల అక్రమ రవాణా వంటివి కూడా నేరమని జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కె. మురళీకృష్ణ అన్నారు. ఆంధ్రప్రదేశ్ పశు సంవర్ధక శాఖ, జిల్లా జంతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జంతువధ నిషేధించాలి గోహత్య నేరం అంటూ పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మురళీకృష్ణ మాట్లాడుతూ గోవులను వధించడం, జంతువులను అక్రమ రవాణా చేయడం నేరాలుగా గుర్తించి శిక్షలు వేస్తారని, అందువల్ల ప్రతి ఒక్కరూ అవగాహన ఉండాలని హెచ్చరించారు. డిప్యూటీ డైరెక్టర్ జాఫర్ హుస్సేన్ మాట్లాడుతూ జంతువులను ప్రేమించడం మానవ ధర్మమని, గోవధ చట్ట రీత్యా నేరమని అన్నారు. చెరుకువాడ రంగసాయి గోవధ నిషేధ ప్రతిజ్ఞ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ సత్యనారాయణ, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు నరహరి శెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు

విశాలాంధ్ర - అనపర్తి : టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో ప్రజలు, కూటమి నేతలు, కార్యకర్తలు వీక్షించేందుకు ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నట్టు పార్టీ మండల టీడీపీ అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను) తెలిపారు. మంగళవారం దత్తుడు శ్రీను విలేకరులతో మాట్లాడుతూ స్థానిక తేతలి రామిరెడ్డి మంగయ్యమ్మ కళావేదిక ఆవరణలో మండలంలోని 11 గ్రామాల ప్రజలు, నేతలు, కార్యకర్తలు, అభిమానులు వీక్షించేందుకు వీలుగా ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు.

కూటమి గెలుపుతో టీడీపీ సంబరాలు

విశాలాంధ్ర - సీతా నగరం: కూటమి గెలుపుతో టీడీపీ సంభరాలు. అల్లూరి సీతా రామరాజు జిల్లా గండిపోశమ్మ ఆలయం వద్ద మంగళవారం రాజానగరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యాప్తంగా అఖండ విజయం సాధించిన సందర్భంగా కేక్ కటింగ్ చేసి విజయోత్సవ సంభరాలు చేసుకున్నారు. దీనిలో సుమారు రెండు వేల మందికి విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అఖండ విజయం సాధించిన కూటమి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిపేందుకు మన సిఎం నారా చంద్రబాబునాయుడు గారు నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు అని అన్నారు. ఇక పై ఆంధ్రప్రదేశ్ రాజధాని లేని రాష్ట్రం కాదని అమరావతి శరవేగంగా ముస్తాబవుతుంది అని అన్నారు. అలాగే రాజానగరం నియోజకవర్గ కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ గెలుపుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో కలిసి కట్టుగా ముందుకు సాగుతూ రాష్ట్ర అభివృదికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాండ్రు శ్రీనివాసరావు, కాండ్రు కాశి విశ్వనాథ%శీ%, కాండ్రు శేఖర్, చుట్టూరీ రంగారావు, పోలిన కృష్ణ, చుండ్రు సత్య ప్రసాద్, గద్దె వెంకటకృష్ణ చౌదరి, తమ్మారావు, భాజపా కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి, బాలయోగి, జనసేన చలం, సూరిబాబు, దాసరి రమేష్, కతా సత్యనారాయణ మొదలగు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దోమల వలన కలిగే అనారోగ్యాలపై అవగాహన

విశాలాంధ్ర - పెరవలి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కానూరు పరిధిలోని కానూరు అగ్రహారం పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మలేరియా వ్యతిరేక మాసోత్సవం, కార్యక్రమంలో భాగంగా మంగళవారం ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు దోమల వలన ప్రజలకు కలిగే వివిధ రకాల జ్వరాల గురించి వివరించి దోమలను లార్వా దశలోనే నాశనం చేసే విధానం తెలియజేసారు. ప్రజలకు దోమలు కుట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్ర మంలో వైద్యసిబ్బంది, ఆశాకార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కొవ్వూరు టీడీపీ టూమెన్ కమిటీ ఆధ్వర్యంలో దళిత నాయకులు పాదయాత్ర..

విశాలాంధ్ర - కొవ్వూరు : రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ కూటమి విజయ సాధించిన సందర్భంగా కొవ్వూరు టిడిపి టూ మెన్ కమిటీ ఆధ్వర్యంలో దళిత నాయకులు కొవ్వూరు నుంచి గౌరీపట్నం మేరీ మాత ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పాదయాత్ర ను టూ మెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ చౌదరి కంట మని రామకృష్ణలు జండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు . ఈ సందర్భంగా దొమ్మేరు వద్ద టీడీపీ సీనియర్ నాయకులు కలగర రంగారావు ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో వరుగేటి కాంతరాజు, సీనియర్ నాయకులు వేమగిరి వెంకట్రావు పాల్గొన్నారు.

విద్యుత్ దీపాల అలంకరణతో ప్రభుత్వ కార్యాలయాలు

విశాలాంధ్ర - కాకినాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 12న ప్రమాణస్వీకార మహోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రంగు రంగుల విద్యుత్ దీపాలతో కాకినాడ కలెక్టర్ కార్యాలయాన్ని అలంకరించారు. అదేవిధంగా కాకినాడ జిల్లాలో ఆర్డీవో కార్యాలయాలతో పాటు అన్ని తాసిల్దార్, మండల అభివృద్ధి అధికారి కార్యాల యాలు, ఇతర ప్రభుత్వ అధికారుల కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించి, పిరమిట్లుగొలిపేలా విద్యుత్ కాంతిని ఏర్పాటు చేశారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

విశాలాంధ్ర - రాజోలు : రాజోలు మండలంలోని కడలి, బి సావరం, ములికిపల్లి గ్రామాలలో ఉపాధి హామీ కూలీల పని పరిస్థితులను మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ కూలీలు పని చేసే చోట కనీస సౌకర్యాలు లేక కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధి హామీ కూలీలకు పని చేసే చోట అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాంమూర్తి, నాయకులు శ్రీనివాస్, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు బుంగ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ రోలర్ స్కేటింగ్‌లో హన్షిత్‌కు బంగారు పతకం

విశాలాంధ్ర - అంబాజీపేట : నేషనల్ ర్యాంకింగ్ ఓపెన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ స్పీడ్ స్కేటిం గ్‌లో అంబాజీపేట మండలం ఇసుకపూడి గ్రామానికి చెందిన కుంచే హన్సిత్ బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. అంతర్జాతీయ స్కేటింగ్ పోటీలు జూన్ 6వ తేదీ నుండి జూన్ 9 వరకు రాయపూర్‌లో జరిగి నవి. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఇసుక పూడి పంచాయతీ పరిధిలోని పెండిపేటకు చెందిన కుంచే రాజేష్, శ్వేతల కుమారుడు కుంచే హన్షిత్ రింక్-111 (3 లాప్)కి మొదటి స్థానంలో గోల్డ్ పతకం సాధించడమే కాకుండా రింక్-11 (2 లాప్)లో మూడో స్థానంలో కాంస్య పతకం సాధించారు. ఇంత చిన్న వయసులో ఆంధ్రప్రదేశ్ తరపున నేషనల్ లెవెల్‌లో విజయం సాధించడం ఆనందంగా ఉందని కోచ్ చంటి కృష్ణ, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు హన్షిత్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

టీడీపీ అరాచక శక్తులపై చర్యలు తీసుకోండి..

- అడిషనల్ ఎస్పీకి మాజీ ఎంపీభరత్ ఫిర్యాదు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందే తమ ఇష్టా రాజ్యంగా విధ్వంసకర చర్యలకు పాల్పడుతున్న పచ్చ మూకలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ మంగళవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. అడిషనల్ ఎస్పీ సార్కర్ కు ఈ మేరకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. అలాగే మోరంపూడి ఫ్లై ఓవర్ బ్రిడ్జి శిలాఫలకాన్ని టీడీపీ శ్రేణులు ధ్వంసం చేస్తున్న వీడియోలు, సీసీ ఫుటేజీ, పెన్ డ్రైవ్ తదితర ఆధారాలను అడిషనల్ ఎస్పీకి ఈ సందర్భంగా మాజీ ఎంపీ అందజేశారు. సీతంపేట మూలగొయ్యికి చెందిన సాయి అనే యువకుడిపై టీడీపీకి చెందిన కొంత మంది మారణాయుధాలతో దాడిచేశారని, బాధితుని తలకు నాలుగు కుట్లు పడ్డాయని అడిషనల్ ఎస్పీకి మాజీ ఎంపీ వివరించారు. గాయపడ్డ సాయిని అడిషనల్ ఎస్పీకి చూపించారు. ఇటువంటి విష సంస్కృతి గతంలో రాజమండ్రిలో లేదని మాజీ ఎంపీ భరత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారిని భరత్ కోరారు. పోలీసులు తగు చర్యలు తీసుకుంటారనే ఆశిస్తున్నానని, న్యాయం జరగకుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయి స్తామని విలేఖర్లు అడిగిన ఒక ప్రశ్నకు సమాధా నంగా మాజీ ఎంపీ భరత్ చెప్పారు. ఇటువంటి దాడులు మళ్ళా మళ్ళా నగరంలో జరగకూడదనే పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. అధికారం ఉంది కదా అని ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తే చూస్తూ సహించేది లేదన్నారు. రాజమండ్రి నగరంలో ప్రశాంత వాతావరణం కొనసాగాలన్నదే తమ అభిలాష అన్నారు. క్రమ శిక్షణ గల పార్టీ అని చెప్పే రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ప్రోద్బలంతోనే మోరంపూడి జంక్షన్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి శిలాఫలకాన్ని పచ్చ మూకలు ధ్వం సం చేశారని, వారందరి పేర్లు అడిషనల్ ఎస్పీకి అందజేశామన్నారు. టీడీపీ క్రమశిక్షణ ఇదేనా అని భరత్ ప్రశ్నించారు. మాజీ ఎంపీ భరత్ వెంట నగర వైసీపీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, ఆ పార్టీ నగర మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, వైసీపీ నేతలు నక్కా శ్రీనగేష్, ఎన్వీ శ్రీని వాస్, మార్తి నాగేశ్వరరావు, పీత రామకృష్ణ, కటం రజినీకాంత్, అరె చిన్ని, తదితరులు ఉన్నారు.

అదనపు పన్ను వసూలు రద్దు చేయాలి

విశాలాంధ్ర - కాకినాడ : నగరాలు పట్టణాల్లో ఇంటి పన్నులను సమీక్ష చేస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించిన హామీ ప్రకారం ఎన్డిఏ కూటమి ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పన్నుల వసూళ్లలో తగు చర్యలు వహించాలని పౌరసంక్షేమ సంఘం పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు ఒక ప్రకటనలో కోరారు. ఆస్తి విలువ ఆధారిత పన్ను కారణంగా ఏటా 15% శాతం పెంపుతో చక్రవడ్డీ బారు వడ్డీ తరహాలో ప్రతి ఇంటికీ 55% శాతం ఆస్తిపన్ను పెరిగిందన్నారు. రిజి స్ట్రార్ భూముల విలువ పెరిగితే మరింత హెచ్చిం పయ్యి భారమవుతుందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సర ఆస్తిపన్ను వసూలుకు సంభందించి గడచిన ఏప్రిల్ నెలలో ఇవ్వాల్సిన నోటీసులను సార్వత్రిక ఎన్నికల కారణంగా ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని వ్యతిరేకించిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సందర్భంగా రద్దు చేయాలని కోరారు. అయిదేళ్లకో సారి ఆస్తిపన్నుపెంపు అమలులోకి తేవాలన్నా రు. ఇంటిపన్నులోనే పారిశుద్ధ్యపన్ను గ్రంథాలయపన్ను లోబడి వున్నందున చెత్తపన్ను రద్దు చేసిన రీతిగానే అదనంగా విధించిన 8%శాతం గ్రంథాలయ పన్ను రద్దు చేయాలన్నా రు. ఇంటి పన్ను ఎంత వుందో దానిపై అదనంగా 8%శాతం గ్రంథాలయ పన్ను వసూలు చేయడం తగదన్నారు. వసూలు చేస్తున్న గ్రంథాలయ పన్నుకు తగిన రీడింగ్ రూమ్స్ ఏర్పాటు లేని విషయం గ్రహించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సర ఇంటిపన్నులు వసూలు చేసే ప్రక్రియ చేపట్టనున్న దృష్ట్యా తక్షణ చర్యలు తీసుకోవాలని రెండు అర్ధ సంవత్సరాల ఆస్తి పన్ను ముందుగా చెల్లించే వారికి 10% శాతం మినహాయింపు ఇచ్చే గడువును ప్రకటించాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు కోరారు.

కంటి చూపుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి : మమత శ్రీనివాస్

విశాలాంధ్ర - కాకినాడ : ప్రతి ఒక్కరూ కంటి చూపుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోకపోతే భవిష్యత్‌లో అనేక సమస్యలు ఎదురౌతాయని తెలుగుదేశం పార్టీ నగర కమిటి ఉపాధ్యక్షులు మమత శ్రీనివాస్ అన్నారు. ఎయిమ్స్ స్కూల్ మరియు కిరణ్ కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ జ్యోతుల రాము స్వీయ పర్యవేక్షణలో రంగయ్యనాయుడు వీధిలో స్కూల్ ప్రాంగణంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మామ్ హాస్పిటల్ అధినేత డా కృష్ణసాయి లాంఛనంగా ప్రారంభించగా కిరణ్ కంటి ఆసుపత్రి చైర్మన్ డా చంద్రశేఖర్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ శిబిరంలో 500 మంది వరకు కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 100 మందికి శస్త్ర చికిత్సకు ఎంపిక చేసి వీరందరికీ కిరణ్ కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించారు. వైద్య శిబిరం ఇన్‌చార్జ్ సత్యనారాయణ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవాసంస్థలు, విద్యా సంస్థలు, ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలతో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని, వీరందరికీ శస్త్ర చికిత్సతో పాటు కళ్ళజోళ్ళు కూడా ఆయా సంస్థల సహకారంతో ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఆపరేషన్ చేయించుకున్న వారికి ఉచితంగా మందులను మమత శ్రీనివాస్ అందించారు. ఆయన మాట్లాడుతూ వైద్యులు చేసిన సూచనలను నిత్యజీవితంలో పాటించడం ద్వారా కంటి చూపు సాధారణ స్థితికి వస్తుందన్నారు. జ్యోతుల రాము మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా కంటి వైద్య శిబిరంతో పాటు ఉచిత వైద్య శిబిరాన్ని కూడా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని అన్నారు. విద్యార్థులతో పాటు 40సం॥ పైబడిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా దృష్టి దోషాన్ని త్వరగా గుర్తించడానికి అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎయిమ్స్ రఘు, విజయ్, డా ప్రద్యుమ్న, టిడిపి కార్యకర్తలు, గుండా సూరిబాబు, రెడ్నం సత్తిబాబు, పిలిశెట్టి చిన్ని, బలరాంతో పాటు పలువురు పాల్గొన్నారు.

కృష్ణా వర్సిటీలోని వైఎస్ఆర్ విగ్రహాన్ని తొలగించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నంటౌన్ : నిబంధనలకు విరుద్ధంగా కృష్ణా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని తొలగించాలని తెలుగునాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ నాయకుడు సాయి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం టీఎన్ఎస్ఎఫ్ నాయకులు కృష్ణ విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణిని కలసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం సాయి మాట్లా డుతూ గత ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా విశ్వవిద్యాలయంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని, దానిపై ఎన్ని అభ్యంతరాలు వచ్చి నా తొలగించలేదని, ఇప్పటికైనా దానిని తొలగించి విశ్వవిద్యాలయంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని డిమాండ్ చేశారు.

తొలివిద్య బాండాగారాలు అంగన్వాడి కేంద్రాలు

విశాలాంధ్ర-బంటుమిల్లి :- చిన్నారుల తొలివిద్య అంగన్వాడి కేంద్రాల్లో ప్రారంభమై ఉన్నత స్థితికి చేరడానికి ఎంతగానో అంగన్వాడీ కేంద్రాలు దోహదపడుతున్నాయని ఐసీడీఎస్ సూపర్వైజర్ రేవు నాగలక్ష్మి అన్నారు .అంగన్వాడి కేంద్రలలో విద్యను అభ్యసించి ఉన్నత చదువులకు వెళుతున్న చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని బంటుమిల్లి గ్రామ ఎస్ టి ఏరియాలోవున్న అంగన్వాడి కేంద్రంలో మంగళవారం నిర్వహించి గ్రాడ్యుయేషన్ పత్రాలను బంటుమిల్లి ఎంపిటిసి కమల్ బాష, ఐసీడీఎస్ సూపర్వైజర్ రేవు నాగలక్ష్మి చెతులమీదుగా చిన్నారులకు అందజేశారు. ఈ సందర్భంగా నాగలక్ష్మి, ఎంపిటిసి కమల్ బాష మాట్లడుతూ చిన్నారులు క్రమశిక్షణతో, ఆటపాటలతో విద్యను అబ్యాసించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. అంగన్వాడి కేంద్రలలో విద్యను అభ్యసించిన చిన్నరులు పై తరగతులలో మంచి మంచి మార్కులు సంధించి మంచి భవిష్యత్తునూ నిర్మించుకుంటున్నారన్నారు. తల్లి దండ్రులు తమ చిన్నారులను అంగన్వాడి కేంద్రలలో చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు శ్రీకారం చుట్టాలని వివరించారు .ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ కృష్ణవేణి, అంగన్వాడి కార్యకర్తలు కె రాణి ,కె సుజాత, బి పి రాజమ్మ, కె కుమారి, బి సువర్ణకుమారి, ఎం డి ఫాతిమున్నీసా, ఆర్ వెంకట రమణ, ఎం డి ముషీరాబేగం, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కొండాలమ్మ ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుల రాజీనామాలు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలంలోని వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానమునకు విజయవాడలోని గొల్లపూడి దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనరు వారి ఉత్తర్వులు మేమో నంబర్ K.Dis.No.B2/COE-12021(31)/4/2023, అనుసరించి ధర్మకర్తల మండలి సభ్యులుగా నియమించబడిన ధర్మకర్తల మండలి చైర్మెన్ శేషం వీర వెంకట కృష్ణమూర్తి, సభ్యులు పామర్తి వెంకటస్వామి, కొమ్మన బోయిన రవిశంకర్, వల్లూరు వెంకటరావు, బాడిగ లీలా సౌజన్య, నారే పాలెం వెంకట నిర్మల, డోకాల భాగ్యలక్ష్మి, యార్లగడ్డ పావన, యార్లగడ్డ లక్ష్మి వారి వ్యక్తి గత కారణముల వలన అమ్మవారి దేవస్థానము ధర్మకర్తల మండలి చైర్మెన్ పదవి, ధర్మకర్తలమండలి సభ్యత్వమునకు రాజీనామా అమ్మవారి దేవస్థానము కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్‌బాబుకు మంగళవారం సమర్పించారు. రాజీనామాలను అమోదించాలని ఆలయ కార్యనిర్వహణాధికారి సురేష్ బాబు తెలిపారు.

20 వేల మందికి అన్నదానం

విశాలాంధ్ర-అవనిగడ్డ : 20 వేల మంది భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమంలో ఆలయ నిర్వాహణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ నెల 1 వ తేది హనుమాన్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం వంతెన సెంటర్‌లో గల ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయ నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రి, జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో 20 వేల మంది భక్తులకు అన్నప్రసాదాలను అందచేశారు. ఈ సందర్భంగా వేకువ జామునే స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, సింధూరార్చనలు నిర్వహించి స్వామి వారిని విశేషంగా అలంకరించి 108 పర్యాయాలు హనుమాన్ ఛాలీసా పారాయణం చేశారు. భక్తులు ఈ సందర్భంగా స్వామి వారికి 108 గారెలు, నిమ్మకాయలులతో మాలలతో పాటు వడ, తమలపాకుల మాలలతో అలంకరించారు. మండలం నుండే కాక, దివిసీమ నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని తీర్ధ అన్నప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ఆలయ నిర్వాహక కమిటీ స్వయంగా పర్యవేక్షించారు.

ముగిసిన వేసవి నాట్య శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-కూచిపూడి : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య తంగెడ కిషన్ రావు, రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్, ఓ ఎస్ డి ఆచార్య వి.నిరీక్షణ బాబుల ఆదేశాలతో కూచిపూడిశ్రీ సిద్ధేంద్ర యోగి నాట్య "కళాపీఠంలో గత నెల 10వ తేదీ నుంచి కూచిపూడి నాట్యం, కర్ణాటక సంగీతంలలో ప్రారంభమైన" వేసవిశిక్షణా తరగతులు "మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆ నాట్యవిద్యార్థినులకు సర్టిఫికెట్లను పంపిణీ చేసి వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. నాట్య కళా పీఠం ప్రధాన చార్యులు డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి పర్యవేక్షణలో అసిస్టెంట్ ప్రొఫెసర్స్ గానున్న నాట్యాచార్యులు డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, డాక్టర్ ఏలేశ్వరపుశ్రీనివాసులుల ఆధ్వర్యంలో ఈ నెల రోజులలో జూనియర్ విభాగంలో 15 మంది విద్యార్థినులకు స్టెప్స్,జతులు, థియరీ లో సంయుత, అసంయుత హస్తముద్రికలునేర్పారు. అలాగే సీనియర్ విభాగంలో 15 మంది విద్యార్థినులకు స్టెప్స్ తో పాటురామ దాసు కీర్తన, గణపతి కీర్తన, థియరీలో శిరోభేదాలు, భేదాలు, దృష్టి భేదాలు, గ్రీవాభేదాలు లో శిక్షణ ఇచ్చారు. టీచింగ్ అసిస్టెంట్"(సంగీతం) డాక్టర్ వేదాంతం వెంకట దుర్గా భవాని విద్యార్థినులకు సరళీస్వరాలపై శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. నాట్య, సంగీత శిక్షణలకులకు మృదం గంపై టీచింగ్ అసిస్టెంట్ పసుమర్తి హరినాధ శాస్త్రి సహకరించారు. కళా పీఠం అధ్యాపక బృందం పర్యవేక్షణలో వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు.

రేపటి నుంచి పాఠశాలలు పునఃప్రారంభం

విశాలాంధ్ర- విజయవాడ (వన్‌టౌన్): రేపటి నుండి పాఠశాలలు పునఃప్రారంభం కాను న్నాయి. నేడు కేసరపల్లి ఐటీ పార్క్ వద్ద చంద్ర బాబు నాయుడు ప్రమాణస్వీకారం ఉండటంతో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా సెలవు ప్రకటించారు. నగరంలోని, రూరల్ పరిధి లోని సీబీఎస్ఈ.,ఐసీఎస్ఈ ఐబీ, ఇతర సెంట్రల్ బోర్డ్ ప్రైవేట్ విద్యా సంస్థలతో సహా అన్ని ప్రైవేట్ విద్యా సంస్థలకు జిల్లా కలెక్టర్ సెలవు ప్రకటించారు. 2024-25 విద్యా సంవత్సరానికి 12వతేదీ బదులుగా అన్ని పాఠశాలలు 13వతేదీ నుండి పాఠశాలలు తిరిగి పున:ప్రారంభించాలని ఉత్తర్వులు జారీ చేశారు.

ఉప్పునీరు రాకుండా క్రాస్ బండ నిర్మాణం

విశాలాంధ్ర - అల్లవరం : కోమరగిరి పట్నం బెండ నార్త్ డ్రైన్ రామేశ్వరం నుండి బెండ మూర్లంక ఆంజనేయస్వామి గుడి వరకు ఉన్న డ్రైన్ ద్వారా చేలోకి ఉప్పునీరు చేరుకుంది. దీనిపై నీటిపా రుదల శాఖ ఏఈ రెహమాన్, అల్లవరం తాసిల్దార్ సునీల్, నార్త్ డ్రైన్‌కి కొమరగిరిపట్నం వాటర్ ట్యాంకు వద్ద ఉప్పునీరు రాకుండా క్లాస్ బండ్ నిర్మాణం చేయించారు. దీనిపై కొమరగిరిపట్నం, తుమ్మలపల్లి రైతులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధి కూలీ బకాయిలు వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర - గొల్లప్రోలు : ఉపాధి కూలీల బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కాకి నాడ జిల్లా కార్యదర్శి కేవిఎస్ శ్రీని వాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పిఠాపురం మండలం జములపల్లి గ్రామంలో మంగళవారం ఉపాధి పనుల వద్ద సంఘం జిల్లా, మండల నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా కూలీలు తాము నెల రోజుల క్రితం చేసిన ఐదు వారాల కూలి నేటికీ చెల్లించలేదని దీంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని సంఘం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అరకొర కూలీతో ఉపాధి పనులు నిర్వహిస్తున్న కూలీల కూలీ సొమ్ము 4,5 వారాలైనా ఇవ్వకపోవడం అన్యాయం అని, కూలీ బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే సింహాచలం, పిఠాపురం మండల నాయకులు ఆర్ భూలోకం, బుల్లబ్బాయి, బాబ్జి, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సీఎం ప్రమాణస్వీకార వీక్షణకు ఏర్పాట్లు

9 చోట్ల ప్రత్యక్ష ప్రసారాలు : కమిషనర్ వెంకటరావు వెల్లడి

విశాలాంధ్ర - బ్యూరో, కాకినాడ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారాన్ని వీక్షించేందుకు వీలుగా బుధవారం ఉదయం 11 గంటలకు కాకినాడ నగరంలో 9చోట్ల ఏర్పాట్లు చేసినట్టు నగర పాలక సంస్థ కమిషనర్ జే వెంకటరావు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను మంగళవారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ స్మార్ట్‌సిటీ సమావేశమందిరం, కళా క్షేత్రంలతోపాటు రేచర్లపేట అంబేద్కర్ కమ్యూనిటీహాల్, 12వ డివిజన్‌లోని నూకాలమ్మ మాన్యం కమ్యూనిటీహాల్, 21వ డివిజన్ కబేళా సమీపంలోని ముస్లిం కమ్యూనిటీహాల్, 24వ డివిజన్ అన్నమఘాటీ సమీపంలోని ముగ్గుపేట కమ్యూనిటీహాల్, 49వ డివిజన్ ఆదర్శనగర్ కమ్యూనిటీహాల్, 36వ డివిజన్ బాలాజీచెరువు సెంటర్, 14వ డివిజన్ ఏటిమొగ బోటుబిల్డింగ్‌యార్డు సమీపంలో ప్రత్యక్ష ప్రసారాలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఇందుకు సంబంధించి పలువురు అధికారులను ఇన్‌చార్జ్‌లుగా నియమించా మన్నారు. ప్రజలు తమ సమీపంలోని కమ్యూనిటీహాల్స్ వద్ద ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్‌లు ద్వారా ప్రమాణస్వీకారోత్సవ ప్రత్యక్షప్రసారాలను వీక్షించవచ్చునని తెలిపారు.

రహదారిపై ధర్నా

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : న్యాయం జరపాలంటూ అమరవల్లి గ్రామస్తులు మంగళవారం ఉప్పాడ మూలపేట రామన్న పాలెం సమీపంలో రహదారిపై బైఠా యించి ధర్నా చేప ట్టారు. ఈ ధర్నాలో సిపిఎం నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. అమరవల్లి గ్రామా నికి చెందిన బోరా కనకదుర్గ (32) రామన్నపాలెం ఉప్పుటేరులో దూకి ఆత్మహత్య చేసు కున్న సంఘటన జరిగింది. ఆమెను చిన్న రమణారెడ్డి శారీరకంగా మానసికంగా ఇష్టం లేకపోయినా వేధించేవాడని చిన్న రమణారెడ్డి చంపేసి ఉప్పుటేరులో వేసి ఆత్మహత్యగా సృష్టించినట్లు కనకదుర్గ కూతురు లావణ్య తెలిపింది. కేసు నమోదు చేసి 23 రోజులు గడుస్తున్న పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీసి గ్రామస్తులతో యువతి ధర్నా చేపట్టింది. కేసును వెనక్కి తీసుకోకపోతే చంపేస్తానని బెదిరింపులు పంపు తున్నట్లు యువతి లావణ్య కన్నీరు మున్నేరుగా వినిపిస్తూ తెలిపారు. పరార్ లో ఉన్న చిన్న రమణారెడ్డిని పట్టుకొని తమకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు. వీరికి మద్దతుగా సిపిఎం నాయకులు గుర్రాల అప్పారెడ్డి, కే సత్యనారాయణ ధర్నాలో పాల్గొ న్నారు. ఉప్పాడ మూలపేట బీచ్ రహదారి అమరవల్లి గ్రామస్తులు బయటాయించడంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలిగింది. విషయం తెలుసుకున్న పిఠాపురం సీఐ శ్రీనివాసరావు సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో చర్చించారు. 24 గంటల్లో నిందితున్ని పట్టుకొని చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ధర్నాను విరమించారు.

ఘనంగా అమ్మవారి సంబరం

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ముమ్మిడివరం గ్రామ దేవత శ్రీలంక తల్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. జాతర మహోత్సవంలో భాగంగా ముమ్మిడివరం నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి సంబరం కన్నుల పండుగగా నిర్వహించారు. గారగ నృత్యాలు, భజన భక్తి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తుల తరలివచ్చి తిలకించారు.

ఊహించని రీతిలో ప్రమాణస్వీకారం ప్రత్యక్ష ప్రసారం

విశాలాంధ్ర - తాళ్ళపూడి : మునుపెన్నడూ లేని విధంగా, ఎవరూ వూహించని రీతిన సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ సాధించిన టీడీపీ, బిజెపి, జనసేన పార్టీల కూటమి విజయం సాధించడం, బుధవారం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సారథ్యం లో ఏర్పాటు అయ్యే నూతన ప్రభుత్వం, ప్రమాణ స్వీకరాలను, సి.ఎం ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని ప్రజలు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించుటకు గాను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల అధికారులు తగిన ఏర్పాట్లను చేపట్టారు. మండలం లోని బల్లిపాడు గ్రామం లో గల శ్రీ కాకర్ల రామయ్య కళ్యాణ మండపంలో లైవ్ స్క్రీన్ పై లైవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తాళ్ళపూడి ఎంపీడీఓ టిఎన్‌బి.రమణ ఓంప్రకటన లో తెలిపారు. మండలం లోని అభిమానులు ఈ అవకాశాన్ని విని యోగించు కోవచ్చని పేర్కొన్నారు. అక్కడ అవసరమైన ఏర్పాట్లను కార్యాలయ సిబ్బంది అమ్మిరాజు ఎంపీడీఓ తో పర్య వేక్షించారు.

ఇంటర్ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర-కూచిపూడి : 2024-25 విద్యాసంవత్సరం లో మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంట ర్మీడియట్ మొదటి సంవత్సరా నికి ప్రవేశాలు పొందిన విద్యార్థులకు తరగతులను ప్రారంభించారు. ఈ కళాశాలలో మంగళవారం సాయంత్రానికి మొదటి సంవత్సరంలో 107ప్రవేశాలు పొందగా అందులో 78మంది జనరల్ కోర్సులో, 29 మంది వృత్తి విద్య కోర్సులలో జాయిన్ అయినట్లు తెలిపారు. వీరిలో 75 మందికి పైగా సోమవారం నుంచి ప్రారంభమైన తరగతులకు హాజరవుతున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ కే. ఏ. వి. ఎస్ .వి ప్రసాద శాస్త్రి వెల్లడించారు.